పై నగలదు కలుగు
పారిపోయె నె
ప్పుడో ఎలుక చ
ప్పుడు లేక నే!

పాము బయటను
పడి సంతసించె

బ్రతికి బయట ప
డితి ననుచు తనలో!

ఉపాయమున్న
అపాయమెంత
ఒప్పుకుంటావ
నేడు బాలా!

---

# విజయ-భారతి

## (గత సంచిక తరువాయి)

కాని కుమారుని మనోభీష్టము నెరవేరకపోతే దిగులుతో కృశించి పోతాడేమో అని బాధపడ్డారు. చివరకు విధిలేక అంగీకరించారు. మకరంద్ ఎంతో ఆనందంతో తల్లిదండ్రుల పాదాలను తాకి కావలసిన ధనము తీసుకొని బయలుదేరాడు.

ఊళ్లూ ఎడారులూ అడవులూ దాటి వెళ్లిపోతున్నాడు. ఇలా ఒక అరణ్యంలో పడిపోతుండగా ఒక ముని ఆశ్రమం అగుపించింది. వెంటనే మకరంద్ ఆశ్రమంలోనికి వెళ్లి మునికి నమస్కరించాడు. ముని వచ్చిన పనేమిటని అడిగాడు. వెంటనే మకరంద్ చేతులు జోడించి "స్వామీ! తమవద్ద నూతన విద్యలనేమయినా నభ్యసించవలెనని వచ్చాను. నా కోరిక మన్నించగలరని వేడుకుంటున్నా" నన్నాడు.

ముని చిరునవ్వునవ్వి సరేనన్నాడు. రోజులు గడిచిపోతున్నాయ్ కాని ముని ఒక్క అక్షరం ముక్కకూడా మకరంద్‌కు చెప్పటంలేదు. పైగా తనచేత ప్రతిసాయంత్రము పూలదండ కట్టించుకొని ఎక్కడికో పోయేవాడు. సాయంత్రమయేసరికి మాడు మొహంతో వచ్చి అకారణంగా మకరంద్‌ను చివాట్లు పెట్టేవాడు. మకరంద్‌కు యీ విషయం భరింపరానిదిగా వుంది. వీడు బహుశా దొంగమునియైయుండవచ్చును. రహస్యమేమిటో తెలుసుకొనవలెనని నిశ్చయించుకున్నాడు.

## 2

ఆ సాయంత్రం ఎప్పటి మాదిరిగా పూలకట్టించుకొని బయలుదేరాడు. మకరంద్ కూడా మునికి కనపడకుండా నక్కుతూ, చెట్లచాటున దాక్కుంటూ మునిని సంకేతంగా వెంబడించాడు. ముని నెమ్మదిగా ఒక కొండ దగ్గరకు వచ్చాడు. ఆ కొండలో ఒక గుహవుంది. ఆగుహలో నడక సాగించాడు.

ఇంకా పోయేసరికి ఒక పెద్ద గుహతగిలింది. చూడటానికి గుహమాదిరిగా వున్నప్పటికీ భవనం మాదిరిగా తొలచబడివుంది. ముని ఒకతలుపు తోసుకుని లోపలకు వెళ్లాడు. అక్కడ ఒక స్త్రీ గడగడలాడుతూ కూర్చుంది. ముని రాగానే వణుకుతూ లేచింది.

"ఏమంటావ్ నన్ను పెళ్లి చేసుకుంటావా".అని అడిగాడు గర్జిస్తూ.

"ఛీ! యిక్కడనుంచి వెళ్లిపో. నీకు బుద్ధిలేదూ. పరాయి ఆడదాన్ని ఎత్తుకొచ్చి బలాత్కరించటం తగిన పనేనా? నన్ను విడువు. నీకు పుణ్యముంటుంది." అని ఏడిచింది. ముని వెంటనే రాక్షసుడుగా మారాడు. పూల దండ ఆమెవైపు విసిరాడు. ఆమె

ఆ దండను నేలతో రాని - నా బొందిలో జీవంవుండగా నీమాట అంగీకరించనూ, పిశాచపు వెధవా, వెళ్లిపో - అని యిష్టంవచ్చినట్లు తిట్టింది. రాక్షసుడు మండిపోయాడు. "సరే - యీ రోజుమాత్రమె నీకు గడువిస్తున్నా. ఒప్పుకుంటే సరేసరి, లేకబోతే బలాత్కారంగానైనా.. "అని గర్జిస్తూ రాక్షస రూపంవదిలి మునిరూపంతో చరచరా బయటకు నడిచాడు. ఆ అమ్మాయి మూర్ఛ పడిపోయింది. మునికంటె ముందుగానే మకరంద్ వుడాయించి దుప్పటి ముసుగు పెట్టాడు.

ఆ రాత్రి మకరంద్‌కు నిద్రపట్టలేదు. వీడు రాక్షసుడన్నమాట! ఎంత మోసంజరిగింది. పాపం! ఏదేశపు అమ్మాయో. ఆమెను బలాత్కరిస్తున్నాడు. దొంగ వెధవ ఎలాగయినా వీడిని చంపి ఆఅమ్మాయిని రక్షించాలి. అని నిశ్చయించుకున్నాడు. ముని గాఢంగా నిద్రపోతున్న సమయంలో లేచి గప్‌చిప్‌గా గుహను చేరుకున్నాడు. మకరంద్ ఆమె దగ్గరకు రాగానే భయపడుతూ లేచింది. - "నన్ను విడిచి పెట్టండి. పుణ్యముంటుంది. ఎందుకు యిన్ని రూపాలతో నన్ను బాధిస్తారు''? - అని వేడుకుంది.

మకరంద్ చిరునవ్వునవ్వి భయంలేదని ఓదార్చి తననిజవిషయంచెప్పాడు. వెంటనే ఆమె సంతోషించటానికి బదులు కంగారు పడింది - "ఈ ప్రదేశం రక్కసులకు ఆలవాలమని మీకు తెలుసు, తెలిసివుండే ఒక్క అబలకోసం ఎందుకు మీ ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు'' అంది.

"నాకు ఆపద దాపురించినా సరే, యీ నరకం నుండి రక్షించటమే నా విధి. నా ప్రాణంమీద నాకు ఎంత తీపివుందో, నీకుకూడా నీ ప్రాణం విషయంలో అంతేకదా. ఎదుటి ప్రాణాలను కష్టాలలోనుండి కాపాడుటమే'' నా విధి అన్నాడు.

ఆమె మాట్లాడలేదు.

"అది సరేకాని నీ పేరేమిటి? నీవిలా రావటానికి గల కారణమేమిటి'' అని అడిగాడు.

ఆమె విచారవదనంతో తన కథ యిలా చెప్పసాగింది. "మాది ఆనంద రాజ్యము. నా తండ్రి సమరసేనుడు. తల్లి శీలవతి. నేను వారికి రెండవ కుమార్తెను. మా అక్కయ్య తరువాత చాలా కాలానికి నేను కల్గుటచే ఎంతో ముద్దుగాచూచే వారు. క్రమంగా నేను పెరిగి పెద్దదాన్నయాను. ఇలా వుండగా ఒకనాడు ఒకముని మా ఆస్థానానికి వచ్చాడు. తనకు సర్వవిద్యలూ వచ్చునన్నాడు. మా కొలువులో ఏదయినా చిన్న వుద్యోగమిప్పించమన్నాడు. మానాన్న సరేనని నాకు చదువు చెప్పుటకు నియోగించారు. పాపం! నా తల్లిదండ్రులకు ఏమి తెలుసు? నిజమైన, మునే అనుకొని ఆదరించారు. ఇలా రోజులు దొర్లిపోతున్నాయ్. ఎప్పటి మాదిరిగా పుస్తకాలు తీసుకొని విద్యాగృహంలోనికి వచ్చాను. ఇంతలో మునికూడా వచ్చాడు. అప్పుడు ఆ సమయంలో అక్కడ నేనూ గురువుగారు తప్ప ఎవ్వరూలేరు. కాని ఇంతలోముని భయంకరమైన రాక్షసుడుగా మారాడు. నేను ఆవికృత రూపాన్ని చూచి మూర్ఛ చెందాను. కళ్లుతెరచి చూచేసరికి యీ గుహలో బంధింపబడ్డాను. రోజూ తనను పెళ్లాడమని బెదిరించటం నేను తిరస్కరించటం జరుగుతుంది. ఇంతలో మీరు దేవుడులాగా వచ్చారు.'' అని ముగించింది.

రాజకుమారి కథ సాంతం విన్నతర్వాత ఒక్క నిట్టూర్పు విడిచాడు. "అయితే యింతకథా చెప్పి నీపేరు చెప్పలేదేం?'' అన్నాడు నవ్వుతూ, "విజయబాల'' అంది సిగ్గుతో.

'ఇదిగో విజయా ఒక్క పనిచెయ్యి. ఎలాగో వాడిని మధ్య పెట్టి మాయచేసి ప్రాణరహస్యంకనుక్కో. ఆ తరువాత కార్యక్రమం నేను చూస్తా' నన్నాడు. విజయబాల సరేనంది.

ఆ సాయంత్రం ముని ఎప్పటిలాగా దండపుచ్చుకు వచ్చాడు. ఈ సారి విజయబాల నవ్వుతూ స్వాగతమిచ్చింది. రాక్షసుడు వుబ్బిపోయాడు. ఇదిగో

(274 పేజి చూడుడు)

(256 పేజి తరువాయి)

పిల్లా ఎప్పుడూ యిల్లా వుండాలితెలుసా? మూతి ముడుచుక్కూచుంటే నాకు మా చెడ్డకోపంవస్తుంది, అంటూ మీదికి రాబోయాడు. విజయ బాల తప్పుకొని - వుండండి త్వరపడతారేం? నానియమమొల్లంఘన చేస్తారేమిటి? రెండు నెలల ఓపిక పట్టండి - అంది. ఆక్షణంలోనే ఎక్కడలేని ఏడుపు తెచ్చిపెట్టుకొని మీరు దేశదేశాలూ తిరుగుతుంటిరి. మిమ్మల్ని ఎవరయినా చంపితే నాగతి ఏంకానూ? అని దొంగఏడుపు ఏడిచింది.

రాక్షసుడు (ముని) వుబ్బిపోయి - పిచ్చిదానా? భయపడతావెందుకు ప్రాణాన్నిగురించి? అసలు నా ప్రాణం ఎక్కడుందో తెలుసా? ఇక్కడనుండి సరాసరి పడమర దిశగా పోవాలి. అలాపోయిన తర్వాత ఏడు పచ్చ సముద్రాలు తగులుతై. మరివాటిని దాటటం యెల్లా అని అడుగుతావేమో. సులభంగా దాటేట్లయితే ఇంతా చెప్పటమెందుకూ? ఆ సముద్రాలవతలనుండి దక్షిణదిక్కుగా పోయిన ఒక పెద్ద పుట్టవచ్చును. ఆ పుట్టలో భయంకరమైన పాములు కాపలా కాస్తూవుంటాయ్, వాటిని తప్పించుకోవటం నరుడి తరంకాదు.

(సశేషము)

---

## సభలూ సమావేశములు

ఏప్రెలు నెల 12వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం తాలూకాయందలి కొయ్యలగూడెంలో గెడా గెరటయ్య బోర్డు హైస్కూలుకు చెందిన శ్రీమతి మద్దిపోటు వెంకటరత్నమ్మ హరిజన హాస్టలును ఆంధ్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవముచేశారు.

ఈ హాస్టలుకు శ్రీమతి కానుమిల్లి వెంకటనరసమ్మగారు తమ అక్కగారి పేరిట నిర్మాణమునకు రు. 10000 లు విరాళమివ్వగా ఆంధ్ర ప్రభుత్వము వారు రు. 10000లు స్పెషలు గ్రాంటు మంజూరు చేసినారు.

హాస్టలు ప్రారంభోత్సవ సమయమున శ్రీ గోపాలరెడ్డిగారు 10 సంవత్సరముల క్రిందట మనమింత అభ్యుదయాన్ని యీనాడు సాధించకలుగుతామని అనుకోలేదనియు, స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత ప్రజలకు విద్యా సౌకర్యములు, ప్రత్యేకముగా హరిజనులకు అనేక విధములుగా కాంగ్రెస్ ప్రభుత్వము సహాయము చేయుచున్నదనియు, యికముందుకూడ ప్రజాసహకారముతో రెండవ పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహింపబడగలవనియు విశదీకరించారు.

ముఖ్యమంత్రిగారు ఆ గ్రామములో కోయ మహిళాభ్యుదయము నుద్దేశించి జరుగుచున్న కార్యక్రమాలను పరిశీలించి వానిని నిర్వహిస్తున్న కుమారి కె. సత్యవతిగారికృషిని ప్రశంసించారు. కోయ స్త్రీలకు విద్యా విజ్ఞానాలతోబాటు తీరిక వేళలందు జీవనోపాధి కుపకరించు గృహపరిశ్రమలయందు సయితము శిక్షణ నీయవలసినదిగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సలహా నిచ్చిరి.

14—4—1956న శ్రీ గెడా గెరటయ్య బోర్డు హైస్కూలు వార్షికోత్సవము శ్రీ శీర్ల బ్రహ్మయ్య M. L. A. గారి అధ్యక్షతన వైభవముగా జరిగెను.

ఆంధ్రరాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రారు కే. సుబ్రహ్మణ్యం నాయుడుగారు వార్షికోత్సవమును ప్రారంభించిరి.

శ్రీ బండి శ్రీహరిరావు నాయుడుగారు విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టిరి.